క్లుప్తంగా

రాజకీయ స్వార్థం కోసం గిరిజనుల మధ్య విద్వేషాలు

మిర్యాలగూడ : రాజకీయ స్వార్థం కోసం గిరిజనుల మధ్య బీజేపీ విద్వేషాలు సృష్టిస్తుందని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీనునాయక్ ఆరోపించారు. బుధవారం మిర్యాలగూడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలని బీజేపీ నాయకురాలు, ఎంపీ డీ.కే అరుణ పార్లమెంటులో మాట్లాడడం సరికాదన్నారు. రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని చూస్తుందని ఆరోపించారు. ఇప్పటికే గిరిజన తెగల్లో ఆర్థిక అసమానతలు పెరిగి ఘర్షణ వాతావరణం ఏర్పడుతున్న ఈ నేపథ్యంలో బీజేపీ నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా డీకె.అరుణ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

హోలీ రోజు ఎడమ కాలువకు నీటిని నిలిపివేయాలని వినతి

మిర్యాలగూడ టౌన్ : హోలీ పర్వదినం సందర్భంగా యువకులు ఎడమ కాలువకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారని, ఈనెల 14వ తేదీన జరిగే హోలీ పండుగ రోజున ఎడమ కాలువ నీటిని నిలిపివేయాలని బీజేపీ వేములపల్లి మండల నాయకుడు జువ్వాది సత్యనారాయణ కోరారు. ఈమేరకు బుధవారం మిర్యాలగూడలో ఎన్ఎస్పీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హోలీ వేడుకల్లో ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగి యువకులు మృత్యువాత పడ్డారని, ఈ విషయాన్ని అధికారులు గమనించి నీటిని నిలిపివేయాలని ఆయన కోరారు.

ట్రాన్స్‌కో డీఈగా శ్రీనివాసచారి బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీనివాసచారి

మిర్యాలగూడ అర్బన్ : ట్రాన్స్‌కో మిర్యాలగూడ డీఈగా ఎం.శ్రీనివాసచారి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పని చేస్తున్న ఎం.శ్రీనివాసచారి ఇక్కడకు బదిలీపై రాగా, ఇక్కడ పనిచేసిన శ్రీనివాస సుధీర్‌కుమార్ యాదాద్రి భువనగిరి ఎస్ఈ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసచారి మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఉద్యోగులు వినియోగదారులకు అందుబాటులో ఉండాలని సూచించారు.

విద్యారంగానికి నిధులు కేటాయించాలి

కొండమల్లేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రమావత్ లక్ష్మణ్‌నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం కొండమల్లేపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాశాఖ మంత్రిని నియమించాలన్నారు. ఈ సమావేశంలో జొన్నలగడ్డ చరణ్, శ్రీరాం, సాయిరాం, శరత్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేయాలి


మాట్లాడుతున్న వెంకటయ్య

దేవరకొండ: అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని సంతోషిమాత కాలనీలో సీపీఎం ఆధ్వర్యంలో ప్రజాపోరులో భాగంగా నిర్వహించిన సర్వేలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బిజిలి లింగయ్య, యాదగిరి, జ్యోతి, రహీం, బుడిగ వెంకటేష్, ఇక్బాల్, వెంకటయ్య, నరసింహ, రమేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి

చింతపల్లి: రేషన్ దుకాణదారులు సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మంచన రఘునందన్ హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర్ నగర్‌లో రేషన్ దుకాణాన్ని ఆయన తనిఖీ చేశారు. డీలర్ ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని లబ్ధిదారులు తెలపడంతో రేషన్ దుకాణం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ అందిస్తున్న రేషన్ సరుకులను సక్రమంగా అందించాలన్నారు.


రేషన్ దుకాణాన్ని సీజ్ చేస్తున్న రఘునందన్

ప్రతి ఎకరాకు నీరందేలా చూడాలి


పెద్దవూర : అధికారులు, రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి


లక్ష్మీదేవిగూడెం వద్ద డి- 25 కాల్వను పరిశీలిస్తున్న కలెక్టర్ త్రిపాఠి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

పెద్దవూర : ప్రస్తుత యాసంగి సీజన్‌లో సాగు చేసిన ప్రతి ఎకరాకు సాగు నీరు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. బుధవారం పెద్దవూర మండలంలోని కుంకుడుచెట్టుతండా సమీపంలో ఏఎమ్మార్పీ డిస్ట్రిబ్యూటరీ-8, 9 కాలువలను ఆమె పరిశీలించారు. డి-8, 9 కాలువ 36 కిలోమీటర్ల పరిధి ఉండగా, కాలువకు 27వ కిలోమీటర్ వరకు సాగునీరు ఎలా వెళ్తుందో అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి సాగునీరు వృథా కాకుండా పంటలకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే 20, 25 రోజులు సాగునీటిని క్రమబద్ధీకరిస్తూ అందించితే ఇబ్బందులు తలెత్తవని తెలిపారు. కాలువలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు గండ్లు కొట్టవద్దని, గండ్లు కొట్టి సాగునీటిని మళ్లించుకోవడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ పీడీ ఎస్‌పీ రాజ్‌కుమార్, ఏఈ యాదవ్‌కుమార్, ఏఓ సందీప్, రైతులు ఉన్నారు.

కాల్వలకు గండ్లు పెట్టొద్దు

గుర్రంపోడు : రైతులు కాల్వలకు గండ్లు పెట్టి నీటిని మళ్లించుకోవద్దని, కాల్వలను శుభ్రంగా ఉంచితే అందరి పొలాలకు సాగు నీరు అందుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం గుర్రంపోడు డివిజన్ పరిధిలోని డి- 25 కాల్వను ఆమె పరిశీలించి అధికారులకు, రైతులకు పలు సూచనలు చేశారు. ఏఎమ్మార్పీ ఆయకట్టులో ప్రస్తుత యాసంగి సీజన్‌లో సాగు చేసిన చివరి భూములకు నీరందించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, రైతులు కూడా సహకరించాలని కోరారు. అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి నీటి విడుదలను పెంచినందున కాల్వల్లో నీటి ప్రవాహ పరిమాణం పెరిగి చివరి భూములకు రేపటిలోగా నీరు అందుతుందని తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ, పోలీస్ తదితర శాఖల అధికారులు బాధ్యతతో ఆయకట్టు చివరి భూములకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట చీఫ్ ఇంజనీర్ అజయ్‌కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్, డివిజన్ ఈఈ నెహ్రూ నాయక్, డీఈఈలు, ఏఈలు ఉన్నారు.

చదువుకుంటేనే భవిష్యత్‌కు భరోసా


విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న ఎంఈఓ కృష్ణమూర్తి

హాలియా : చదువుకుంటేనే భవిష్యత్‌కు భరోసా లభిస్తుందని ఎంఈఓ గుండా కృష్ణమూర్తి అన్నారు. ఎన్‌సీఎం ఫౌండేషన్ చైర్మన్ డీఈ నల్లగొండ ఆంజనేయులు సహకారంతో బుధవారం అనుముల మండలంలోని 8 ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న 200మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, సామగ్రి పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజ శ్రేయస్సు కోసం తమవంతు కర్తవ్యంగా ఆర్థిక సహకారం అందించినప్పుడే మరింత సంపన్నులు అవుతారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎన్‌సీఎం ఫౌండేషన్ చైర్మన్ డీఈ నల్లగొండ ఆంజనేయులు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపి అత్యధిక మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎన్‌సీఎం ఫౌండేషన్ చైర్మన్ నల్లగొండ ఆంజనేయులును శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ, సాజిద్, అలీ, షర్ఫొద్దీన్, ప్రశాంత్, వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్, రవి, శ్రీనివాస్, ఎన్‌సీఎం ఫౌండేషన్ సభ్యులు చెన్నం రమేష్‌బాబు, సంకటి వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, కోట్ల మధు, నల్లగొండ అనిల్, శివ, సాయి, క్రాంతి, ఖాజా, రాజేష్ తదితరులు ఉన్నారు.

బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న గ్రామస్తులు

చింతపల్లి: మండల పరిధిలోని తీదేడు గ్రామంలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారి వార్షిక(జాతర)బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను బుధవారం గ్రామస్తులు విడుదల చేశారు. గురువారం నుంచి ఈ నెల 18 వరకు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాయితీ జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, ధరణి పతి రమణారావు, కొరివి యాదగిరి,దాసరి శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ గడువు పెంపు

రామగిరి(నల్లగొండ): నల్లగొండలోని ఎన్జీ కాలేజీలో ఈ నెల 19, 20వ తేదీల్లో జరగనున్న వికసిత్ భారత్ యూత్ భారత్ పార్లమెంట్ రిజిస్ట్రేషన్ గడువు ఈ నెల 16 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ తెలిపారు. 18 నుంచి 25 సంవత్సరాల వయస్సు ఉన్న వారు అర్హులని తెలిపారు. మై భారత్ పోర్టల్‌లో వాట్ డస్ వికసిత్ భారత్ మీన్ టు యూ అనే అంశంపై ఒక్క నిమిషం వీడియో అప్‌లోడ్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

సత్యనారాయణ సేవలు చిరస్మరణీయం


కేవీ సత్యనారాయణ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్ఐ సతీష్‌రెడ్డి, నాయకులు

హాలియా : మాజీ ఏపీపీఎస్సీ సభ్యుడు, మాజీ సీఎల్పీనేత కుందూరు జానారెడ్డి రాజకీయ గురువు కేవీ సత్యనారాయణ ఉమ్మడి రాష్ట్రానికి, సాగర్ నియోజకవర్గ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని హాలియా ఎస్ఐ సతీష్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన కేవీ సత్యనారాయణ 5వ వర్ధంతిలో వారు కేవీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. విద్యావంతుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి కేవీ సత్యనారాయణ అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు మిట్టపల్లి వాసులు, మాజీ కౌన్సిలర్లు పిల్లి ఆంజనేయులు, ప్రసాద్ నాయక్, అన్నెపాక శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, కుటుంబ సభ్యులు చెరుకూరి సుబ్రహ్మణ్యం, కిరణ్‌కుమార్, రామాలయ చైర్మన్ మేడేపల్లి మోహన్‌రావు, చెన్నయ్య, అశోక్‌కుమార్, మధు, శ్రీనుబాబు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మైబెల్లి, నగేష్, సుధాకర్‌రెడ్డి, ఆంజనేయులు, సురేందర్, కొండల్, జగన్, దుర్గారావు, రంజిత్ తదితరులు ఉన్నారు.

సంస్కృతికి నిదర్శనం ఆమనగల్లు జాతర


శ్రీపార్వతీరామలింగేశ్వరస్వామి జాతరను ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

వేములపల్లి : సంస్కృతికి నిదర్శనం ఆమనగల్లు జాతర అని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. బుధవారం వేములపల్లి మండలంలోని ఆమనగల్లు గ్రామంలో శ్రీపార్వతీ రామలింగేశ్వర స్వామి జాతరను, జాతరను పురస్కరించుకొని నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. దేవాలయ భూములను సర్వే చేసి మ్యాప్ తయారు చేస్తామన్నారు. భూముల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికే ఉపయోగించాలని ఆయన సూచించారు. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా జాతరను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, తహసీల్దార్ పుష్పలత, ఎస్ఐ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ అబ్రహం, మాజీ సర్పంచ్ ఝాన్సీప్రవీణ్, ఈఓ మృత్యుంజయశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి


డ్రెయినేజీలు పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

త్రిపురారం : ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో పాలన అస్తవ్యస్తంగా ఉందని, మండల కేంద్రంతో పాటుగా గ్రామాల్లో పారిశుద్ధ్యంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను అన్నారు. బుధవారం నిడమనూరు మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు తెలుసుకొని, డ్రెయినేజీలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రత్యేక అధికారుల పాలనలో అధికారులు అభివృద్ధిపై నిర్లక్ష్యంగా ఉన్నారని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, నాయకులు కోమండ్ల గురువయ్య, వింజమూరి శివ, కుంచం శేఖర్, తోటపల్లి బాలనారాయణ, మత్యాల కేశవులు, ఆంజనేయులు, శ్రీను, లింగయ్య, ఊర్మిల తదితరులు పాల్గొన్నారు.

కొప్పోలులో మెగా వైద్యశిబిరం


వైద్యశిబిరంలో చికిత్సలు అందిస్తున్న వైద్యులు

గుర్రంపోడు : మండలంలోని కొప్పోలు గ్రామంలో బుధవారం మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ భవానీ చక్రవర్తి మాట్లాడుతూ.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి పుట్లా శ్రీనివాస్, అదనపు డీఎంహెచ్‌ఓ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి సూచనల మేరకు రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థకు చెందిన సంపూర్ణ సురక్ష కేంద్రంలో ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో వివిధ రకాల పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సతీష్, పీహెచ్‌సీ సిబ్బంది, ఎల్‌హెచ్‌పీ సంధ్యారాణి, సాలమ్మ, ఆశావర్కర్లు జయమ్మ, దుర్గ, జ్యోతి, వనజమ్మ, సురక్ష మేనేజర్ వేణు, తిరుమలచారి పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


హాలియా న్యూకిడ్స్ పాఠశాలలో..


అడవిదేవులపల్లి : ముదిమాణిక్యంలోని ప్రభుత్వ పాఠశాలలో స్వపరిపాలన వేడుకలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


పెద్దవూర : తుంగతుర్తిలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

హాలియా : పట్టణంలోని న్యూకిడ్స్ పాఠశాల్లో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, వివిధ శాఖల అధికారులుగా వ్యవహరించారు. అనంతరం విద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం మనాది శ్రీలత బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

స్వపరిపాలన దినోత్సవం

అడవిదేవులపల్లి : మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పలువురు అధికారులుగా వ్యవహరించి ఆటకట్టుకున్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.పవన్‌కుమార్, ఉపాధ్యాయులు ఉమ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : మండలంలోని తుంగతుర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, ఉన్నతాధికారులుగా వ్యవహరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి తరి రాములు, పాఠశాల హెచ్‌ఎం మల్లారెడ్డి, ఉపాధ్యాయులు రమావత్ కృష్ణ, సీఆర్‌పీ వెంకటయ్య, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో బాల మేళా


బాల మేళా కార్యక్రమంలో పాల్గొన్న రేణుకారెడ్డి

డిండి: మండల పరిధిలోని వీరబోయనపల్లి అంగన్‌వాడీ సెంటర్‌లో బుధవారం బాల మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ సూపర్ వైజర్ రేణుకారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యనందించడం, ఆరోగ్యానికి సంబంధించి పలు సలహాలిచ్చారు. అంగన్‌వాడీ సెంటర్‌లో నేర్చుకున్న విద్యను పలువురు చిన్నారులు తమ తల్లుల ముందు ఆట,పాటలు, కథల ద్వారా చెప్పారు. కార్యక్రమంలో పద్మావతి, ప్రియాంక, సంధ్య, నగేష్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

సమాజసేవే లక్ష్యంగా పనిచేయాలి


నూతన కమిటీని సన్మానిస్తున్న సభ్యులు

హాలియా : విద్య, వైద్యం, పర్యావరణం వంటి అంశాలలో సమాజసేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ పనిచేయాలని ఎక్స్టెన్షన్ చైర్‌పర్సన్‌లు రేపాల మదన్‌మోహన్, కోడే సతీష్‌కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలో లయన్స్ క్లబ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హాలియా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా వీరమల్ల శ్రీనివాస్, కార్యదర్శిగా సక్రునాయక్, కోశాధికారిగా రిమ్మలపూడి రామకృష్ణను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడారు. ఆపదలో సహాయపడేందుకు లయన్స్ క్లబ్‌లు ప్రపంచ వ్యాప్తంగా పనిచేస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా రేపాల మదన్‌మోహన్ డయాబెటిక్ కిట్లను, స్పోర్ట్స్ కిట్స్‌లను క్లబ్‌కు అందించగా వారు హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు చిట్టిపోలు యాదగిరి, మేడేపల్లి మోహన్‌రావు, యడవెల్లి నరేందర్‌రెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మందడి రామదుర్గారెడ్డి, పేలపూడి బాలకృష్ణ, నులక వెంకట్‌రెడ్డి, వీరమల్ల కృష్ణయ్య, తరి రాము, గుండా కృష్ణమూర్తి, రేపాల వెంకన్న, చెన్ను వెంకట్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, డాక్టర్ రవీందర్‌రెడ్డి, రమేష్ ఉన్నారు.

బడ్జెట్‌లో బీసీలకు నిధులు కేటాయించాలి


సమావేశంలో మాట్లాడుతున్న జాజుల లింగంగౌడ్

మిర్యాలగూడటౌన్ : కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బడ్జెట్‌లో బీసీలకు నిధులు కేటాయించాలని, బీసీలకు రాజీవ్ వికాసం పథకం ద్వారా మూడు లక్షలు కాకుండా రూ.10 లక్షలు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మిర్యాలగూడలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల అభివృద్ధికి బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెట్టాలని, బీసీల సంక్షేమానికి ప్రతి ఆర్థిక సంవత్సరంలో రూ.20 వేల కోట్లు నిధులు కేటాయించాలన్నారు. బీసీ డిక్లరేషన్‌పై సీఎం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని కోరారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు ఉన్నారని ప్రభుత్వమే అధికారికంగా ప్రకటించిందని, ఆ ప్రకారం బడ్జెట్‌లో కూడా నిధులు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు, యర్రబెల్లి దుర్గయ్య, సుధాకర్, దోనేటి శేఖర్ తదితరులున్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు


చింతపల్లిలో నిరాహార దీక్షలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చింతపల్లి: ఎస్సీ రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్స్ ఫలితాలతోపాటు అన్ని రకాల పోటీ పరీక్షల ఫలితాల విడుదలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వాంకుడోత్ బాల్‌సింగ్, పున్‌రెడ్డి అశోక్ రెడ్డి, ఎర్ర జగన్, బావండ్లపల్లి చెన్నయ్య, ఆరెకంటి యాదగిరి, కొడుదూటి జంగయ్య, కొడుదుటి శంకర్, ఎలిమినేటి నరసింహ, లక్ష్మణ్, నల్ల కాశీ, నల్ల శ్రీకాంత్, నల్ల వెంకటయ్య, ఊరే భాస్కర్, ఆరెకంటి వెంకటయ్య, పేర్ల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు సన్మానం


చైర్మన్, సభ్యులను సన్మానిస్తున్న తండావాసులు

కొండమల్లేపల్లి : ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు జిల్ల శంకర్, నీలాదేవి, లక్ష్మీనారాయణ, రాంబాబునాయక్‌లు బుధవారం నాగార్జునసాగర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తూ మార్గమధ్యలో కొండమల్లేపల్లి మండలంలోని గుడితండాలో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా పెండ్లిపాకల జలాశయం సామర్థ్యం పెంపుతో గుడితండా పూర్తిగా ముంపునకు గురవుతోందని, తమకు పునరావాసం కల్పించాలని పలువురు తండావాసులు కమిషన్ సభ్యులకు విన్నవించుకున్నారు. అనంతరం కమిషన్ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో తండావాసులు శంకర్‌నాయక్, సక్రు, హనుమ, చిట్టిబాబు తదితరులున్నారు.

అల్లి కీర్తనకు సన్మానం

హాలియా : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూపు-1 ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన ఉమ్మడి అనుముల మండలంలోని బోయగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ అల్లి నాగమణి, పెద్దిరాజు దంపతుల కుమార్తె అల్లి కీర్తనయాదవ్‌ను బుధవారం అనుముల, తిరుమలగిరి సాగర్ మండలాల పీఆర్‌టీయూ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అల్లి నాగమణి పెద్దిరాజు, పీఆర్‌టీయూ సంఘం నాయకులు మంచికంటి మధు, మందా సైదులు, గౌతమ్, పరుశ్‌రామ్‌గౌడ్, కుస్‌రెడ్డి సైదిరెడ్డి, వెంకన్న తదితరులు ఉన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది

దేవరకొండ: బస్సులో ప్రయాణికుడు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను తిరిగి అతడి అందజేసి దేవరకొండ ఆర్టీసీ సిబ్బంది తమ నిజాయితీని చాటుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా చారగొండకు చెందిన ఎస్‌కే రఫీ బుధవారం దేవరకొండ డిపో బస్సులో నల్లగొండ నుంచి దేవరకొండకు బయల్దేరాడు. ఈ క్రమంలో రఫీ బస్సులో తన సెల్‌ఫోన్ మర్చిపోయి దిగి వెళ్లిపోయాడు. ఇది గమనించిన కండక్టర్ ఇరుగదిండ్ల శ్రీను, డ్రైవర్ కేఎస్ రెడ్డి సెల్‌ఫోన్‌ను డిపో అధికారులకు అందజేశారు. సెల్‌ఫోన్ ఆధారంగా వివరాలు సేకరించి డిపోకు రఫీని పిలిపించి ఫోన్ అప్పగించారు. నిజాయితీ చాటుకున్న కండక్టర్, డ్రైవర్‌ను డిపో అధికారులు అభినందించారు.


సెల్‌ఫోన్ అప్పగిస్తున్న దేవరకొండ డిపో అధికారులు, ఆర్టీసీ సిబ్బంది